

## 24న ఎల్లారెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

ఎల్లారెడ్డి జూన్– 21(ప్రజా జ్యోతి) ఈనెల 24న ఎల్లారెడ్డికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రానునట్లు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా శనివారం విలేకరులతో తెలిపారు. ఎల్లారెడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ ను మంత్రి, ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అన్నారు. ప్రారంభనికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అన్ని హంగులతో పూర్తి చేసుకున్న నూతన బస్టాండ్ ని ప్రారంభినుండడం సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనడానికి ఇలాంటి అభివృద్ధి పనులే నిదర్శనం అని తెలిపారు. నూతన బస్టాండ్ ప్రారంభ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని కోరారు.


# ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం I 22 I జూన్ I 2025 పేజీలు 7


# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

6





## ఎఫ్ఆర్ఓ ఓంకార్ నాయక్ సస్పెన్షన్

* అటవీ భూముల పరిరక్షణలో విఫలమే కారణం



ఎల్లారెడ్డి, జూన్ 21 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ భూములను అన్యాక్రాంతం కాకుండా అడ్డుకోవడంలో విఫలమైన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఓంకార్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈమేరకు డాక్టర్ సువర్ణ ఐఎఫ్ఎస్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని లక్ష్మాపూర్ పరిధిలో సుమారు రెండు ఎకరాల ఫారెస్ట్ స్థలంలో చర్చి నిర్మాణం పూర్తి చేయడంలో ఎఫ్ఆర్ఓ ఓంకార్ నిర్లక్ష్యంగా వ్యవహరించడమే సస్పెన్షన్ కారణమని సమాచారం. అంతేగాక ఇందులో ఆయన హస్తము ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ విధులు నిర్వహించిన బీట్ ఆఫీసర్ పిచ్చమ్మ గత రెండు నెలల క్రితం బదిలీ అయ్యారు. ఆమె పై కూడా గతంలో పలు ఆరోపణలు వచ్చాయి. కామారెడ్డి జిల్లాలోనే ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అత్యధికంగా పోడు, అటవీశాఖ భూములు అన్యాక్రాంతం కావడం తోపాటు లక్ష్మాపూర్ అటవీ ప్రాంతంలో చర్చి నిర్మాణం విషయాన్ని సీరియస్గా తీసుకున్న జిల్లా స్థాయి ఉన్నతాధికారులు ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ శాఖా పరమైన చర్యలు తీసుకున్నారు.ఇదిలా ఉండగా ఓంకార్ బీట్ ఆఫీసర్ నుంచి ఎఫ్ఆర్ఓ వరకు అంచలంచలుగా ఎదిగినప్పటికీ ఎల్లారెడ్డి రేంజ్ పరిధిలోని అటవీ భూములను కాపాడడంలో విఫలమైనట్లు సమాచారం.

## ఘనంగా యోగా దినోత్సవం



కథనాలు లోపలి పేజీల్లో

## 4 లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలి

3




## మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన

ఈనెల 26 వరకు ..

ఎస్పి యం.రాజేష్ చంద్ర



6

## నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



3

# మందుల కొరతపై ఫిర్యాదు

## కలెక్టర్ ను కలిసిన టీయుడబ్ల్యూజె బృందం



నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 21 :కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని టీయుడబ్ల్యూజె - ఐజెయు బృందం శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. కలెక్టర్ ను శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ వెల్ నెస్ సెంటర్ లో మందుల కొరతపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ వెంటనే సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇస్తామని, మందుల కొరత లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంజీవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి నర్సయ్య, అహ్మద్ అలీఖాన్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు గంగాదాస్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి భైర శేఖర్, జిల్లా కోశాధికారి సిరిగాధ ప్రసాద్, ఎలకా్ట్రానిక్ మీడియా కార్యదర్శి ధనుంజయ్, చతుర్వేదం, మహేష్ రెడ్డిలు పాల్గొన్నారు.సాయిలుకు పరామర్శ...బోధన్ ప్రజాజ్యోతి ఆర్సి ఇంచార్జీ టప్ప సాయిలు బ్రెయిన్ ట్యూమర్ తో నిజామాబాద్ హోప్ ఆసుపత్రి లో చేరారు. శుక్రవారం శాస్త్ర చికిత్స చేసారు. ఈ మేరకు శనివారం యూనియన్ బృందం సాయిలును పరామర్శించారు.





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 21 : ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పెయింటర్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ శనివారం సాయంత్రం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గకాలనీలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. అర్హులైన వారిని లబ్ధిదారులు గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టి బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు అజీజా బేగం, సమ్రిన్ సుల్తానా లను కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ దుబ్బ అభయహస్తం కాలనీని సందర్శించి ప్రభుత్వ అసైన్డ్ భూములను పరిశీలించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, మున్సిపల్ టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

ఎడపల్లి జూన్ 21 (ప్రజాజ్యోతి)...11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకులాలు, ఆయుష్, పతంజలి యోగా కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా ప్రయోజనాలు, దానిపై అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు యోగా శిక్షకులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...యోగాసనాలు అద్భుతమైన శక్తులను వెలికితీయడానికి దోహదపడతాయని తెలిపారు. పతంజలి మహర్షి యోగాను ఎనిమిది భాగాలుగా విభజించారని, వాటిలో మొదటిది ధ్యాన సాధనకు బాహ్యంగా సహాయపడితే, చివరి మూడు అంతర్గత శక్తులను వెలికితీయడానికి ఉపయోగపడతాయని వివరించారు. యోగా సాధకుడు ముందుకు అడుగు వేయాలంటే అహింస, సత్యం, బ్రహ్మచర్యం, దొంగతనం చేయకపోవడం, కోరికలను అదుపులో ఉంచుకోవడం వంటి ఐదు అంశాలను పాటించాలని శిక్షకులు సూచించారు.యోగాసాధన శరీరంతో చేయవలసి ఉంటుంది కాబట్టి శరీరం రోగాలకు గురికాకుండా ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలని నొక్కి చెప్పారు. ప్రకృతిలో ఎలాంటి మార్పులు వచ్చినా తట్టుకునే శక్తి కలిగి ఉండాలని, వాంఛలు అదుపులో ఉండాలని పేర్కొన్నారు.ఆరోగ్యవంతమైన జీవితానికి యోగాప్రతి వ్యక్తి మానసికంగా, శారీరకంగా మంచి ఫలితాలను పొందాలంటే పరిశుభ్రత, సంతృప్తి, సంయమనం,ధర్మశాస్త్రాల



## సబ్ స్టేషన్ ముట్టడి

కమ్మర్ పల్లి జూన్ 21,ప్రజాజ్యోతి. కమ్మర్ పల్లి మండలకేంద్రం లో నెలకొన్న విద్యుత్ కోత సమస్య తీర్చాలని శనివారం రోజున గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని సంఘాల ప్రజలు. రైతులు కలిసి సబ్ స్టేషన్ ను ముట్టడిచారు. వేలపాలా లేకుండ కరెంట్ తీసే వారని గ్రామస్తులు తెలిపారు. కరెంట్ తీగల దగ్గర వున్న చెట్లను తీసివేసి కరెంట్ సమస్య లేకుండా చేస్తానని కరెంట్ అధికారులు హామీ ఇ చ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ నాయకులు. సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## విజయ్ హైస్కూల్లో ఘనంగా యోగా దినోత్సవం

ఆర్మూర్ జూన్ 21( ప్రజాజ్యోతి) ఆర్మూర్ పట్టణంలోని విజయ్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్రమోడీ,ఇచ్చిన పిలుపు మేరకు విజయ్ హైస్కూల్లో 'అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్కూల్ ' కరస్పాండెంట్ టి.కవితాదివాకర్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది.ఉదయం 9.30లకు జ్యోతి ప్రజ్వలనతో మొదలైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల యోగా విన్యాసాలను ప్రదర్శించారు. యోగా వల్ల శారీరక దారుఢ్యము, మానసిక ప్రశాంతత లభిస్తాయనీ, ప్రతి మనిషి జీవితంలో యోగా ఒక అంతర్భాగం కావాలనీ,యోగా అనేది భారత దేశంలో ఉద్భవించిన ఒక పురాతన శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసమనీ ప్రధానోపాధ్యాయురాలు జి. రమాదేవి విద్యార్థులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇ.సురేశ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కమ్మర్ పల్లి జూన్ 21,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలంలోని పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శనివారం రోజున పరమర్శించారు.కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన దశగౌడ్ కుమారుడు నవీన్ గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయనను పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవడం జరిగింది అదే విధంగా ఆంధ్రజ్యోతి రిపోర్టర్ హాఫీజ్ బార్య సమిత బేగం ఇటీవల గుండె పోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు. ఉప్లూర్ గ్రామానికి చెందిన లెక్చరర్ సాయన్న భార్య భారతి బ్రైన్ స్ట్రోక్ తొ మరణించారు. ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలపడం జరిగింది అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి గణేష్ ఇటీవల గుండెపోటుతో మరణించారు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు

## మాదక ద్రవ్యలపై అవగాహన సదస్సు

రెంజల్, జూన్ 21(ప్రజాజ్యోతి ):రెంజల్ మండలంలోని నీలా గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలోరెంజల్ ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యల నిర్ములనకై అవగాహన సదస్సు నిర్వహించారు.మాదక ద్రవ్యల వినియోగం నేరమని వాటిని వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.ఎక్కడైనా మాదక ద్రవ్యలు విక్రహించిన, ఎవరైనా అనుమాదాస్పదంగా కనపడిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ రాజేంద్ర కుమార్

ఇందల్వాయి, ప్రజాజ్యోతి, జూన్ 21 : ఇందల్వాయి మండల కేంద్రంలోని 20 వరకు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ప్రశాంతంగా ముగిశాయని ఎమ్మార్వో ఆర్డీవో రాజేందర్ కు వివరించడమైనది అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూనిజామాబాద్ రెవెన్యూ డివిజన్ లో ఈ నెలా 20 వరకు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో 16,739 దరఖాస్తులు స్వీకరించినట్లు నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ పేర్కొన్నారు. శనివారం ఇందల్ వాయి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికీ డివిజన్ మొత్తంలో రెవెన్యూ సదస్సులు ముగిశాయని, ఇకనుండి వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేయడానికి ఆగస్టు 14 వరకు సమయం కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట్రావు ఆర్ఐ మోహన్ dpt మేడం శైలజ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు



## కోటపాటిని సన్మానించిన ప్రీమియర్ అపార్ట్ మెంట్ నివాసులు

ఆర్మూర్, ప్రజాజ్యోతి, జూన్ 21 : ప్రముఖ రైతు నాయకుడు కోటపాటి నరసింహం నాయుడును ఇటీవల ప్రొ" జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం" పరిశోధన మరియు విస్తరణ సలహా కమిటీ"(ఆర్ ఈ ఏ సి) సభ్యునిగా నియమించిన సందర్భంగా ఆర్మూర్ లోని ప్రీమియర్ అపార్ట్ మెంట్ వాసులు ఘనంగా సన్మానించారు. అపార్ట్ మెంట్ సంక్షేమ కమిటీ అధ్యక్షులు జనగామ బాలయ్య అధ్యక్షతన నిన్న రాత్రి అపార్ట్ మెంట్ ప్రాంగణంలో కోటపాటిని సన్మానించి, తమతో పాటు ప్రీమియర్అపార్ట్ మెంట్ లో నివాసముంటున్న కోటపాటికి దేశంలోని ప్రఖ్యాత పేరుందిన వ్యవసాయ విశ్వవిద్యాలయం సలహా కమిటీకి కోటపాటిని నియమించడం మా అందరికీ గర్వకారణం కాబట్టి వారిని సముచితంగా సత్కరించామని బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డా" నాగరాజు మాట్లాడుతూ కోటపాటి నిస్వార్థంగా రైతులు, గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వారికి పదవి రావడం సంతోషకరం ఎందరికో స్ఫూర్తినిస్తున్న కోటపాటి సేవలను ప్రభుత్వాలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సదానంద్, M.J.రాజు, రఘు, భూమేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తనకు జరిగిన సన్మానానికి కోటపాటి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

ధర్పల్లి, జూన్ 21(ప్రజా జ్యోతి) మండల ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగాఅన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకుడు శ్రీనివాస్, సవిత మాట్లాడుతూ...విద్యార్థులకు యోగా సూత్రాలు, ఆసనాల ప్రాముఖ్యత వివరించారు. యోగా వల్ల ఆరోగ్యాన్ని, మానసిక స్థైర్యాన్ని పొందవచ్చని చెప్పారు. యోగ వల్ల శరీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ప్రశాంతత కూడా కలుగుతుందని వారు తెలిపారు.యోగా అనేది భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచానికీ విలువైన కానుక అని వారు అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు, సూర్య నమస్కారాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ,శ్రీనివాస్, సవిత, ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఆసుపత్రి సిబ్బంది మురళి, సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### 2,63,413 మంది రైతుల ఖాతాలలో

# రూ. 287.78 కోట్ల రైతు భరోసా

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 21 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద శనివారం వరకు జిల్లాలోని 2,63,413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం – 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. శుక్రవారం 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు జమ అయ్యాయని తెలిపారు. తాజాగా శనివారం 8208 మంది రైతుల ఖాతాలలో రూ.27.97 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు. గడిచిన ఆరు రోజులలో వరుసగా జిల్లాలోని 2,63,413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.



# నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 21 : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసుకుని, నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కార్యోన్ముఖులను చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఏ.ఈలు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, మండల ప్రత్యేక అధికారులు, సూపర్వైజరీ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటదివెంట వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించని లబ్ధిదారులు ఉంటే, అవకాశం ఉన్న చోట మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ కింద వారికి లక్ష రూపాయల వరకు రుణం ఇప్పించి, బేస్మెంట్ లెవల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. పైలెట్ గ్రామాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, మార్కింగ్ చేసిన ప్రతి ఇల్లు పునాది, గోడలు, రూఫ్ లెవెల్ దశలను దాటుకుని పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుపుకునేలా లబ్ధిదారులకు తోడ్పాటును అందించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇసుక కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అటవీ సంబంధిత ఇబ్బందులను అధిగమించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా కృషి చేయాలని అధికారులకు హితవు పలికారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని సూచించారు. కాగా, వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేలా ఆయా శాఖల వారీగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. మొక్కల పంపిణీకి నర్సరీలను సమాయత్తం చేయాలని, లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా అనువైన ప్రదేశాలను గుర్తిస్తూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయా పథకాలు, కార్యక్రమాలు జిల్లాలో సమర్థవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, ఈ.డీఎం కార్తీక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 4 లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలి

### టీయుసిఐ జాతీయ అధ్యక్షులు అభ్రిష్ పటేల్

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 21 : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) రాష్ట్ర మహాసభల సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు వేలాదిమంది కార్మికులతో భారీర్యాలీ నిర్వహించి పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరిపారు. ఈ సభకు టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన టియుసిఐ జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ అభ్రిష్ పటేల్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అధిపతులు అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతున్నారన్నారు. విమానాలు, విమానాశ్రయాలు, నౌకలు, నౌకాశ్రయాలు, రైళ్లు రైల్వేస్టేషన్లు అన్ని ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్నారు. అందుకే తరచూ రైళ్ల ప్రమాదాలు, విమాన ప్రమాదాలు, ఓడల్లో మాదకద్రవ్యాల రవాణా ఘటనలు జరుగుతున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపైనే దేశద్రోహులని ముద్రవేస్తూ, మత రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించి, పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికోద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. ఇతర కార్మిక సంఘాలతో ఐక్య కార్యాచరణగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సూర్యం మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత, అసంఘటిత కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ ఎస్ఎల్ పద్మ ఎం.హన్మేష్ సహాయ కార్యదర్శి కే.రాజన్న, జీ.రామయ్య, సి.వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ రాష్ట్ర నాయకులు వెంకన్న, రాజేశ్వర్, ముత్తన్న మల్లేష్, యాకూబ్ షావలి, వెంకట్ రెడ్డి, అశోక్, సాంబశివుడు, కిరణ్, ప్రసాద్, హనుమంతు, రాజు మరియు ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ప్రతినిధులు వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రతినిధులు వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.






# మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్

బోధన్ జూన్ 21. (ప్రజాజ్యోతి)బోధన్ మున్సిపాలిటీ మరియు మెప్మా ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఈ రోజు , 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక క్రింద, ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసినటువంటి ఆహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. 20 మంది మహిళా సభ్యులు 20 స్టాల్స్ ఏర్పాటు చేశారు. అందులో స్వీటు పదార్థాలు, స్నాక్ ఐటమ్స్,పచ్చళ్లు, నేతి బొబ్బట్లు, రాగి ఉండలు, పల్లి పట్టీలు, వివిధ రకాల కారంపొడులు, మసాలాపొడులు, కద్దు కా ఖీర్, వెజ్ బిర్యానీ, చికెన్ బిర్యాని, సర్వపిండి అప్పాలు, పూర్ణం బూరెలు, గులాబ్ జామున్, బొబ్బట్లు, మురుకులు, అరిసెలు మొదలైన పిండి వంటలు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందరోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మున్సిపాలిటీ లలో అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులచేత ఇంటిలో తయారు చేసిన స్వచ్ఛమైన పదార్థాల ఉత్పత్తులు ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ఈ ప్రదర్శన వలన ఆహార పదార్థాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వారి అమ్మకాలు పెరిగి ఆదాయం పెరుగుతుందని తెలిపారు.ఇందుకు అన్ని డిపార్ట్మెంట్లు ప్రోత్సాహం అందించాలని కోరారు. అలాగే వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు కూడా ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి



కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగించడం జరుగుతుందని వీరికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందించుటకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, తహాశీల్దార్ విట్టల్, మునిసిపల్ మేనేజర్ రమేష్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా టి.ఎం.సి శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్స్,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

.రెంజల్,జూన్ 21 (ప్రజాజ్యోతి) : రెంజల్ మండలంలోని ఆదర్శ పాఠశాలలో జూన్ 21 తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫెరోజ్ సమక్షంలో ఫిజికల్ టీచర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... యోగ అంటే శరీరమును మనస్సును శ్వాసతో అనుసంధానం చేసే ప్రక్రియ అని తెలియజేయడం జరిగింది. యోగాసనాలు ప్రాణాయామము, ధ్యానము చేయడం వలన శారీరక మానసిక ఆరోగ్యము సిద్ధిస్తుందని తెలియజేస్తూ విద్యార్థుల చేత వివిధ రకాల ఆసనాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



## నేడే ఉచిత వైద్య శిబిరం

బాల్కొండ ఆర్ సి జూన్ 21:- ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల్ (పెర్కిట్)లోని ఆశ ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 9 నుండీ సాయంత్ర 3 వరకు ఉచిత వైద్య శిభిరం హైదరాబాద్ లోని ఆసియన్ వస్కులర్ హిస్పిటల్ మరియు ప్రైమ్ ఆశ ఆసుపత్రి ఆర్మూర్ లో శిబిరాన్ని వినియిగించుకోవాలని డాక్టర్ ఏం. సి. శేఖర్ రెడ్డి,డాక్టర్ వి. బాల్ రెడ్డి తెలిపారు. నిజామాబాదు జిల్లా లోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని అయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఉచిత శిబిరంలో రక్తనాళాల పరీక్ష, కాలుకు పుండ్లు, షుగర్, జాయింట్ పెయిన్స్, కాండరాల నొప్పి తో పాటు కాండరాల సమస్యలు కూడా పరీక్ష చేస్తామని అలాగే రూ,, 5000/- ఉచిత సర్జన్, రక్తనాలాల పరిక్షలు చేస్తామని అయన తెలిపారు.




## భాజపా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా వేడుకలు

బోధన్ జూన్ 21 (ప్రజాజ్యోతి)ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ అధ్యక్షుడు పసుపులోటి గోపి కిషన్ ఆధ్వర్యంలో షర్బతి కెనాల్ రోడ్డులో గల మహాలక్ష్మి కళ్యాణమండపంలో ప్రపంచ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగా శిక్షకుడు అజయ్ కుమార్ అడ్వకేట్ పలువురు బిజెపి నాయకుల చేత యోగ ఆసనాలు వేయించారు.ఈ సందర్భంగా భాజపా పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి యొక్క దైనందిక కార్యక్రమంలో యోగా కూడా చేర్చుకోవాలని పిలుపునిచ్చారు.యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా భాజపా ఇన్చార్జి అడ్లూరి శ్రీనివాస్, రంగారావ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రామ్ చందర్, జిల్లా వి హెచ్ పి సహ కార్యవాహి హరికృష్ణ రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వినోద్, మాజీ పట్టణ అధ్యక్షులు బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, హనుమండ్లు చారీ, జోర్రిగాల రవీందర్, ఏనుగంటి గౌతమ్ గౌడ్, కందికట్ల వాసు, పెరిక వెంకటేష్, కలికోట కృష్ణ, కస్ప లింగం, భూమయ్య, కిరణ్, రాకేష్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వేముల

ఏర్గట్ల : జూన్ 21 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పిట్ల నరేష్ సతీమణి, మాజీ సర్పంచ్ పిట్ల మీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 21 :భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిఆర్ శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ గారూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లలో నరేంద్ర మోడీ గారు ఎస్సీల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని ముఖ్యంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ప్రపంచం నలువైపులా అంబేద్కర్ గారి వైపు చూసేలా చేశారని రాజ్యాంగాన్ని రాజ్యాంగ విలువలను అనేక మందికి తెలియజేశారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలగా ఉన్నటువంటి వాటిని నెరవేర్చడం జరిగిందని రాష్ట్రపతి విషయంలో కావచ్చు మంత్రిమండలి విషయంలో కావచ్చు ఇలా అనేకం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన దారాను తీసుకెళ్తున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ గారు అలాగే పొతంకా లక్ష్మీనారాయణ గారుసందీప్ గారు సాయిరాం గారు కెప్టెన్ రాజుగారు ప్రతాప్ గారు బాలకృష్ణ గారు రంజిత్ గారు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఏర్గట్ల : జూన్ 21 (ప్రజాజ్యోతి) : మండలంలోని తడపాకల్ జెడ్ పి హెచ్ పాఠశాలలో జూన్ 21 తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ జావిద్ సమక్షంలో ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... యోగ అంటే శరీరమును మనస్సును శ్వాసతో అనుసంధానం చేసే ప్రక్రియ అని తెలియజేయడం జరిగింది. యోగాసనాలు ప్రాణాయామము, ధ్యానము చేయడం వలన శారీరక మానసిక ఆరోగ్యము సిద్ధిస్తుందని తెలియజేస్తూ విద్యార్థుల చేత వివిధ రకాల ఆసనాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం .సుధాకర్, జి.గంగాధర్, ఈ రాములు, ఆర్.రవి టీసప్న, పి.నవీన్,ఏ.దేవానంద్ గౌడ్, కే.చక్రపాణి, సిహెచ్.భూపతి, కే.విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 21.తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహోజ్ఞాని, తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ బాన్సువాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జయ శంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్ మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి బాన్సువాడ సహకార సంఘం అధ్యక్షులు ఏర్వల కృష్ణ రెడ్డి మాజీ ఎంపిపి ఎజాజ్ బుడిమి సహకార సంఘం మాజీ అధ్యక్షులు పిట్ల శ్రీధర్ వడ్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హకీమ్ ఇళ్యాస్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

- తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన, తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి బాన్సువాడ మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబెర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని జయ శంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి వారికి నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో బోడ చందర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా,చాకలి మహేష్,గాండ్ల కృష్ణ,శివ సూరి,మన్నే అనిల్, షేక్ గౌస్, మౌలా,సమీర్,సంజయ్,జావీద్,హన్మాండ్లు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం

నిజాంసాగర్ జూన్ 21 ప్రజా జ్యోతిఉమ్మడి నిజాంసాగర్ మమ్మద్ నగర్ మండలాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. నిజాంసాగర్ ప్రభుత్వ పాఠశాలలోని యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాథ మాట్లాడారు.. యోగా ద్వారా కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం నిజం సార్ మండల కేంద్రంలోని యోగా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. మమ్మద్ నగర్ పాఠశాలలో నిర్వహించిన యోగా దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రాజ్ మాట్లాడారు.. ప్రతిరోజు యోగాసనం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉదయం పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్స్పెక్టర్లు అరుణ, భీర్ సింగ్, వేద ప్రకాష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అధికారుల శిక్షణ ఏర్పాట్లపై సమీక్ష

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 21.ఈ రోజు సబ్ కలెక్టర్ బాన్సువాడ నియోజక వర్గ తహసీల్దార్ లతో సమావేశం నిర్వహించారు.జూలై నెలలో జరిగే బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కొరకు చేయవలసిన ఏర్పాట్ల గురించి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్,వర్ని,చందూర్,మోస్ర,రుద్రూర్, కోటగిరి, పోతంగల్ తహసీల్దార్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.



# ఆలయ నూతన కమిటీ ప్రమాణం

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 21.కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ పంచముఖ హనుమాన్ కాలనీలో శ్రీ పంచముఖ హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గ కమిటీ శనివారం పదవి ప్రమాణం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ పాల్గొన్నారు. షబ్బీర్ అలీ పంచముఖి దేవాలయ కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ కమిటీకి అధ్యక్షులుగా వైద్య కిషన్ రావు, సభ్యులుగా కొత్త భీమ్ రాజు, బొట్టు శీను, రెడ్డి గంగమని,గజవాడ శంకరయ్య,శ్రీనివాస వీర వెంకట వర కృష్ణ ప్రసాద్ లను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కార్యక్రమానికి దేవాదాయ శాఖ పరిశీలకులు బి కమల,ఈవో పీ శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ కే సంతోష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు,పట్టణ అధ్యక్షులుపండ్ల రాజు,మాజీ కౌన్సిలర్ కళ్ళ గణేష్, కాంగ్రెస్ నాయకులు,41 వ వార్డు కాలనీ వాసులు కామారెడ్డి పట్టణ వాసులు పాల్గొన్నారు.








## ఘనంగా యోగా దినోత్సవం

పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 21. బిజెపి పాల్వంచ మండల శాఖ ఆధ్వర్యంలో యోగ చేయడం జరిగింది.యోగ అనంతరం బిజెపి పాల్వంచ మండల అధ్యక్షులు పోసు అనిల్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యం చాలా బాగుంటుందని శరీరం కూడా యాక్టివ్ గా ఉంటుందన్నారు యోగా చేయడం ద్వారా మనసుకు రిలీఫ్ ఉంటుందని అన్నారు. శనివారం ప్రపంచవ్యాప్తంగా యోగాను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోట బాలరాజు జిల్లా కార్యదర్శి వడ్ల నరసింహాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శిలు రాఘవపురం శ్రీనివాస్, మరియు సామగంజి నరేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య, బీజేవైఎం అధ్యక్షులు సత్యం మండల ఉపాధ్యక్షులు ఉమాపతి, పాల్వంచ గ్రామ అధ్యక్షులు రాజేందర్, సంతోష్ , నారాయణ, బాలయ్య శ్రీకాంత్ వెంకటి నరేష్, కిష్టయ్య, పరిషయ్య, శ్రీనివాస్ గౌడ్, అశోక్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ తనిఖీ



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 21 పిట్లం మండలంలోని అల్లాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి తనిఖీ చేశారు. పిల్లల తల్లిదండ్రులు,బాలింతలతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతోనూ విద్యార్థుల తల్లిదండ్రులతోనూ యోగా చేయించారు. ఆనంతరం సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ...మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను అంగన్వాడి సెంటర్లలో చేర్పించవలసిందిగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా ఆ వయసు పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లలలో మొదలయ్యే ఎదుగుదల గురించి క్షుణంగా తల్లిదండ్రులకు వివరించారు.మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన పిల్లలలో మానసిక ఉల్లాసం మరింత పెరుగుతుందని తెలియజేశారు. పిల్లల పెరుగుతున్న వయసును గుర్తించుకొని వారికి ప్రాథమిక పాఠశాలపై అవగాహన కలిగే విధంగా అంగన్వాడి పాఠశాలలో మాత్రమే నేర్పడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీలో చదువు,ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు బోధనలోనూ కొత్త పద్ధతులతో సరికొత్త విద్య అందుచడం జరుగుతుంది అన్నారు. పిల్లలకు బరువు తూకం వేశారు.ఎత్తు కులమానం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 21.కామారెడ్డి నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం అందజేశారు.నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేయూత అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల మండలాల ప్రజలు పాల్గొన్నారు,








# మద్యం నిషేధం ఉల్లంఘన

ఎల్లారెడ్డిపల్లిలో అక్రమ మద్యం విక్రయాలు జోరు
*నిషేధిత గ్రామాల మధ్యలో బెల్ట్ షాపు *
అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం

రాజంపేట జూన్ 21 (ప్రజా జ్యోతి)ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండల పరిధిలోని కొండాపూర్, గుండారం గ్రామాల్లో మద్యం పై గ్రామస్థులు నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్మానాల ప్రకారం మద్యం విక్రయిస్తే రూ.1 లక్ష జరిమానా, ఏడు చెప్పుల దెబ్బలు విధించనున్నట్లు ప్రకటించగా, సమాచారం ఇచ్చిన వారికి రూ.20,000 బహుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ నిబంధనలను పక్కనపెట్టి, ఈ రెండు గ్రామాల మధ్య ఉన్న ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బెల్ట్ షాపు స్థాపించి మద్యం విక్రయిస్తున్నాడు. "మూడు పువ్వులు ఆరు కాయలు" అంటూ సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం, నిషేధిత గ్రామాల యువతను మళ్లీ మద్యపు మత్తులోకి నెట్టివేస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల చర్యలపై ప్రశ్నార్థకాలు ఈ అక్రమ వ్యాపారం గురించి సంబంధిత ఎక్సైజ్ శాఖ, పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తమవుతోంది. "మా గ్రామాల్లో మద్యం విక్రయాలు ఆపేశాం. కానీ పక్కనే ఉన్న ఎల్లారెడ్డిపల్లిలో ఇదంతా జరిగితే ప్రయోజనం ఏంటి?" అని కొండాపూర్ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల హెచ్చరిక అక్రమ మద్యం వ్యాపారం వల్ల గ్రామ యువత చెడుదారి పడుతున్నారని, కుటుంబాలు అస్తవ్యస్తమవుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. "ఇకపై అధికారులు చర్యలు తీసుకోకపోతే, మేమే స్వయంగా వ్యాపారాన్ని అడ్డుకుంటాం" అని గుండారం గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. జిల్లా అధికారుల దృష్టికి తేవాలి ఈ విషయంపై జిల్లా ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, ఎల్లారెడ్డిపల్లిలో మద్యం విక్రయాలను పూర్తిగా నిరోధించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీఓ

నాగిరెడ్డిపేట్,జూన్21(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండా,ధర్మారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీఓ ప్రభాకర్ చారీ శనివారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని ప్రభుత్వం సహాయం పొందాలని,లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేయాలని,నిర్మాణం జరుగుతున్న క్రమంలో డబ్బులు అందుతాయని సూచించారు..మెట్లకుంట తండా గ్రామంలో మొదటి విడతలో 10 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని,అందులో 10 మంది ఇండ్ల నిర్మాణం చేపట్టారని,ధర్మారెడ్డి గ్రామానికి 11 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యారని 11 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టారని లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.ఎంపీడీఓ వెంట పంచాయితీ కార్యదర్శిలు రమేష్,ప్రవిత ఉన్నారు.



# మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన

## ఈనెల 26 వరకు ..

## ఎస్పి యం.రాజేష్ చంద్ర

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 21.అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం (జూన్ 26, 2025)ను పురస్కరించుకొని,కామారెడ్డి జిల్లాలో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు జూన్ 20 నుండి 26 తేదీల వరకు విస్తృతంగా కొనసాగుతున్నాయి.శనివారం రోజున (జూన్ 21), జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో, మాదకద్రవ్యాలు వాడుతున్న వారిని గుర్తించి, వారిని డాక్టర్ల వద్దకు తీసుకెళ్లి, మాదకద్రవ్యాలు ఎలా మానవాళికి హానికరంగా మారుతున్నాయో వివరించి, వాటి అలవాటు నుంచి విముక్తి పొందేందుకు అవసరమైన సలహాలు, సూచనలు,మార్గదర్శకాలు అందించడమైంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, బాధితులను తిరిగి ఆరోగ్యవంతులుగా మార్చడమే ఈ అవగాహన కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం అని ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు.



# యాంటీ డ్రగ్స్ పై అవగాహన

## ఎస్సై మహేందర్

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 21పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై మహేందర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ....డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలు పెట్టిన ఆ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు.యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని,మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 21.రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన భూభారతి దరఖాస్తులను సోమవారం నుండి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులు సర్వేయర్లతో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ లతో కలిసి భూభారతి దరఖాస్తుల పరిశీలన, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, భూ సర్వే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం,నిర్మాణం పూర్తయి మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక మరియు పెండింగ్ రేషన్ కార్డ్ లబ్ధిదారుల ఎంపిక పై జిల్లా కలెక్టర్ చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా నిన్నటి వరకు రెవెన్యూ సదస్సుల ద్వారా 31 వేలకు పైగా దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఆయా దరఖాస్తులను సోమవారం నుండి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించి పెండింగ్ లో ఉన్న ఆర్జీలను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.భూమి సర్వే కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరగా పరిష్కరించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి ఏదేని కారణాల వలన లబ్ధిదారులకు అందించకుండా పెండింగ్లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు.రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారి జాబితా సిద్ధం చేసి వారికి రేషన్ కార్డు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.







## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది జూన్ 21పెద్ద కొడప్ గల్ మండలం లోని కాటేపల్లి గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటేపల్లి గ్రామానికి చెందిన అరవింద్ కు 36వేలు రూపాయలు,కాటేపల్లి తండాకు చెందిన బామన్ చోద బాయికి 12వేలు రూపాయలు చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు.నిరుపేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉందని తెలిపారు.నిరుపేద రోగులకు సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు.నియోజకవర్గంలో అనారోగ్యబారిన పడిన వారిపై ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావ్ ప్రత్యేక శ్రద్ధవహించి ఆదుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు చిప్ప మోహన్ , మల్లప్ప పటేల్, మొహిద్దిన్ పటేల్, మొగులా గౌడ్, పర్వయ్య,గంగా గౌడ్,ఇస్మాయిల్ పటేల్,శంకర్, యూసుఫ్ పటేల్,రామ్ చందర్,సంగయ్య,హాజీ,పాండు, బార్త్యా నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాజ్యోతి జుక్కల్ ప్రతినిధి జూన్ 21కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలంలోని శివాపూర్ సబ్ స్టేషన్లలో ఆదివారం విద్యుత్ అంతరాయం ఉందని ఆ శాఖ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శివాపూర్ సబ్ స్టేషన్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# వర్షపు నీరు డ్రైనేజీ పనులు పూర్తి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 21.బాన్సువాడ టౌన్ గత 12 రోజుల నుండి వర్షపు నీరు డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ దగ్గరుండి పనులు సమీక్షిస్తున్నారు వర్షాకాలనీకి ముందు పనులు రెండు ట్రాక్టర్లు ఒక జెసిపి హైడ్రాలిక్ మిషన్ పదిమంది శానిటేషన్ సిబ్బంది 12 రోజులు శ్రమించారు బాన్సువాడలో ఉన్నటువంటి సమస్యలలో అతిపెద్ద సమస్య వర్షపు నీరు మురికి కాలువలో కాకుండా రోడ్డుపై ప్రవహించడం అతిపెద్ద సమస్య ఉండేది వర్షాకాలం రాగానే ఫుట్ పాత్ పైకి నీరు ప్రవహించేవి గత9సంవత్సరాల నుండి వర్షపు నీళ్లు ఇది ఒక బాన్సువాడకు పెద్ద సమస్యగా ఉండేది ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చొరవతో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో చర్చించి ఈ సమస్యను శాశ్వతంగా దూరం చేయడానికి ప్రయత్నం చేశారు ఇక నుండి రోడ్డుపైన చుక్క వర్షం నీరు ఆగకుండా శరవేగంగా పనులుజరిగాయి ప్రజా జ్యోతి కథనంతో ఈ సమస్య శాశ్వతంగా దూరమైందని పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. టౌన్బాన్సువాడ టౌన్ గత 12 రోజుల నుండి వర్షపు నీరు డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ దగ్గరుండి పనులు సమీక్షిస్తున్నారు వర్షాకాలనీకి ముందు పనులు రెండు ట్రాక్టర్లు ఒక జెసిపి హైడ్రాలిక్ మిషన్ పదిమంది శానిటేషన్ సిబ్బంది 12 రోజులు శ్రమించారు బాన్సువాడలో ఉన్నటువంటి సమస్యలలో అతిపెద్ద సమస్య వర్షపు నీరు మురికి కాలువలో కాకుండా రోడ్డుపై ప్రవహించడం అతిపెద్ద సమస్య ఉండేది వర్షాకాలం రాగానే ఫుట్ పాత్ పైకి నీరు ప్రవహించేవి గత9సంవత్సరాల నుండి వర్షపు నీళ్లు ఇది ఒక బాన్సువాడకు పెద్ద సమస్యగా ఉండేది ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ చొరవతో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో చర్చించి ఈ సమస్యను శాశ్వతంగా దూరం చేయడానికి ప్రయత్నం చేశారు ఇక నుండి రోడ్డుపైన చుక్క వర్షం నీరు ఆగకుండా శరవేగంగా పనులుజరిగాయి ప్రజా జ్యోతి కథనంతో ఈ సమస్య శాశ్వతంగా దూరమైందని పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- పతంజలి యోగ సమితి యోగాచార్యులు నాగరాజు గౌడ్

ఎల్లారెడ్డి, జూన్ 21,(ప్రజా జ్యోతి)ప్రతి రోజూ ఉదయం యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని, స్థానిక పతంజలి యోగా సమితి యోగాచార్యులు నాగరాజు గౌడ్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణం లోని స్థానిక బాలాగౌడ్ ఫంక్షన్ హాల్లో పతంజలి యోగ సమితి వారిచే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞ సహిత యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా యోగాచార్యులుతో పాటు స్థానిక సీఐ బి.రవీందర్ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యులు డాక్టర్ రవీంద్ర మోహన్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆతర్వాత యోగాచార్యులు మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2015 జూన్ 21 న ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే ఒరవడి కొనసాగు తోందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా నయం కానటువంటి రోగాలు సైతం తగ్గిపోతాయని అన్నారు. ఉద్యోగులు పని ఒత్తిడి కి గురైయ్యే వారు యోగా సాధన ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు, ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. అనంతరం యోగాచార్యులు నాగరాజు గౌడ్ , అతిథులతో యోగా చేయిస్తూ...యోగా పద్దతులను వివరిస్తూ, స్వయంగా తాను చేస్తూ, వివిధ యోగాసనాలను యోగ సాధనకు వచ్చిన వారిచే చేయించి యోగా ప్రాధాన్యత, ఏ రకం యోగాసనం వేస్తే ఎలాంటి జబ్బులు నయం అవుతాయో వివరించారు. యోగా శాస్త్రానికి 5 వేల సంవత్సరాల చరిత్ర ఉందని వివరించారు. మానసిక ఒత్తిడి జయించడానికి యోగా ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఆతర్వాత స్థానిక ఎస్టీ బాలికల గురుకుల విద్యార్థినిలు యోగా సహిత నృత్యాలను చేసి, వివిధ యోగా భంగిమలను ప్రదర్శించి ఔరా అనిపించారు. విద్యార్థినీలకు వైద్యులు రవీంద్ర మోహన్ నోటు పుస్తకాలను అందజేశారు. పిదప పతంజలి యోగ సమితి సభ్యులు యోగ గురువు నాగరాజ్ గౌడ్, మహిళ యోగాచార్యులు సుజాత లకు శాలువా కప్పి బహుమతులతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత, ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి, హోమియోపతి ఫార్మసిస్ట్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ సునీత, పతంజలి యోగ సభ్యులు దయానంద్, వీ.హ్యన్మండ్లు, నామ శ్రీకాంత్, డాక్టర్ మారుతి రావు, సిద్ది చక్రధర్, స్థానిక వ్యాపారులు మర్మల్ల వెంకటేశం, జాడే సూర్య ప్రకాష్, కుశలకంటి సతీష్, మర్రి బాలకిషన్, ఇంచార్జి ఫైర్ అధికారి వినోద్ కుమార్ , విశ్రాంత ఉపాధ్యాయులు నరసింహారావు పటేల్, విశ్రాంత పి ఈ టీ ఆకుల కిష్టయ్య, మహిళా ఉపాద్యాయులు రాజ్యలక్ష్మి , మాధురి, ఆశావర్కర్లు లావణ్య, సవిత, సంధ్య, మహిళలు, గృహిణులు, తదితరులు పాల్గొన్నారు.